**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేది : 10 జూలై, 2020.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : నాగార్జునసాగర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలో కనీస సౌకర్యాలు మెరుగుపర్చాలని కోరుతూ...**

**ఆర్యా!**

నాగార్జునసాగర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ 1975లో ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కాలేజీలో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు ఐఏయస్, ఐపియస్‌లుగానూ ఇతర ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారు. అలాంటి ఈ కాలేజీ నేడు సౌకర్యాల లేమితో మనుగడ ప్రశ్నార్థకంగా ఉంది. 400 మంది విద్యార్థులున్న ఈ రెసిడెన్షియల్ కాలేజీలో ప్రస్తుతం 10 టాయిలెట్స్ మాత్రమే ఉన్నాయి. రిపేరుకు వచ్చిన మరో 10 టాయిలెట్‌లు మరమ్మత్తులు నోచుకోలేదు. విద్యార్థులకవసరమైన మంచాలుగానీ, వంట సామాగ్రిగానీ సరిపడా లేవు. పూర్వ విద్యార్థులు కొందరు స్వచ్ఛందంగా ముందుకొచ్చి చందాలు పోగుచేసి చేయూతనందించి ఏర్పాటు చేసిన వీడియో క్లాసు రూము సైతం మూతవేసి నిరుపయోగంగా వుంది. ప్రిన్సిపాల్ క్యాంపస్‌లో ఉండడం లేదు. కావున తమరు జోక్యం చేసుకొని కాలేజీలో ఈ దిగువ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను.

**(1)** ప్రస్తుతం మరమ్మత్తులు చేయాల్సిన 10 టాయిలెట్‌లకు మరమ్మత్తులు చేయించాలి.

**(2)** విద్యార్థులకు సరిపడా బాత్‌రూమ్‌లు ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం బహిరంగ ప్రదేశంలో స్నానాలు చేస్తున్నారు.

**(3)** హాస్టల్ విద్యార్థులందరికీ బెడ్స్ ఏర్పాటు చేయాలి.

**(4)** ల్యాబరేటరీ, క్లాస్ రూములకు మరమ్మత్తులు చేసి ఉపయోగంలోకి తేవాలి.

**(5)** పూర్వ విద్యార్థులు రూ.40 లక్షలతో ఏర్పాటు చేసిన వీడియో క్లాసు రూమును విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఉపయోగంలోకి తేవాలి.

**(6)** వంటశాలకు అవసరమైన సామాగ్రి కూడా కొరతగా ఉంది. అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలి.

**(7)** ప్రిన్సిపల్, సిబ్బంది కాలేజీకి దగ్గర్లో నివాసం ఉండేట్లు చర్యలు తీసుకోవాలి.

ఈ విద్యా సంస్థ ఏర్పాటు చేసిన లక్ష్యానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి